KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...



WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com



Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 197 | గురువారం 19 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-




సర్వపాపాలు చేసింది

# కేసీఆర్, హరీశే

## మోదీని కలిసి మా వాదన వినిపిస్తాం బనకచర్లను అడ్డుకుంటాం.. అవసరమైతే కోర్టుకు వెళ్తాం -సీఎం రేవంత్

● తెలంగాణ ప్రయోజనాలకు కష్టపడేది మేమే, అన్యాయం చేసిందీ కేసీఆర్, హరీష్ ● బనకచర్ల ప్రాజెక్టుకు ఆద్యంతం కేసీఆర్ బాధ్యత ● లక్ష కోట్ల ఖర్చు, నీళ్లు లేవు" - సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ వైఫల్యం ● కమీషన్ల కోసమే ప్రాజెక్టులు? కేసీఆర్, హరీష్‌లపై తీవ్రమైన విమర్శలు ● 2016 అపెక్స్ కౌన్సిల్ మినిట్స్ చూడండి - హరీష్‌ను ఛాలెంజ్ చేసిన రేవంత్ ● 968 టీఎంసీలకు బ్లాంకెట్ అనుమతి ఇవ్వాలి - సీఎం డిమాండ్ ● బీఆర్ఎస్ ప్రజల్లో బతికేందుకు తప్పుడు ప్రచారం చేస్తోంది: రేవంత్

బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నా తప్పుడు ప్రచారం ఆపడం లేదని.. తెలంగాణ అభివృద్ధిలో ప్రభుత్వంతో ఆ పార్టీ కలిసి రావడం లేదంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీల అఖిలపక్ష సమావేశం తర్వాత ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గోదావరి జలాల్లో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి ఎంపీలకు వివరించామని తెలిపారు.

'రాజకీయ ప్రయోజనాలు, సంకుచిత స్వభావంతో బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది. భవిష్యత్ కార్యాచరణపై ఎంపీల సూచనలు తీసుకున్నాం. అన్ని పార్టీల ఎంపీలను ఆహ్వానించి, సుదీర్ఘంగా వివరించామని రేవంత్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లో బతికించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తోంది. దురుద్దేశంతో బీఆర్ఎస్ నాపై తప్పుడు ప్రచారం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టుకు ఆద్యం పోసిందే కేసీఆర్" అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు.

"2016 అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ 3 వేల టీఎంసీ నీళ్లు అనే పదం నుంచి బనకచర్ల పుట్టింది. 3 వందల టీఎంసీలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. రెండు వందల టీఎంసీలు లిఫ్ట్ చేయడానికి చంద్రబాబు ప్లాన్ చేశారు. అనాడు కేసీఆర్ నాలుగు వందల టీఎంసీలు అన్నారు. అందుకే చంద్రబాబు ప్లాన్ మొదలు పెట్టారు. చంద్రబాబు బనకచర్ల అనగానే కేంద్ర జలశక్తి, ఆర్థిక మంత్రికి ఫిర్యాదులు చేశాం.





మీది.. గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ..

# మాది ఇన్నోవేటివ్ గవర్నమెంట్

ˉ: సీఎం రేవంత్

● హైదరాబాద్‌లో తొలి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ప్రారంభించిన సీఎం రేవంత్ ● డిజిటల్ తెలంగాణకు బలమైన అడుగు: సైబర్ సెక్యూరిటీ హబ్‌గా హైదరాబాద్ ● కోటి మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం ● ట్రాన్స్‌జెండర్స్‌కి ఉపాధి.. మహిళలకు మూడున్నర ఎకరాల్లో క్యాంపస్: సీఎం రేవంత్



# బైబిల్ మీద ఒట్టు

# ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం

● జగన్, కేసీఆర్ కలిసి స్కెచ్ వేశారు ● ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండు రాష్ట్రాల సీఎంలు విచారణ వేగవంతం చేయాలి ● ట్యాపింగ్ జరిగిన ఓ ఆడియోను నాకు వినిపించారు ● జగన్, కేసీఆర్ బంధం ముందు రక్త సంబంధం చిన్నబోయింది. ● ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఏ విచారణైనా ఎదుర్కొంటా: ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల




తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఫోన్ ట్యాపింగ్ జగన్, కేసీఆర్ ఇద్దరు కలిసి ఫోన్ ట్యాపింగ్ స్కెచ్ వేశారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు.బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్న..ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం..తన ఫోన్, తన భర్త, కుటుంబ సభ్యులను ట్యాపింగ్ చేశారన్నారు షర్మిల. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో దర్యాప్తు ముమ్మరం చేయాలని షర్మిల కోరారు.

## పంచాయితీ ఎన్నికలను అడ్డుకుంటాం

: ఎమ్మెల్సీ కవిత



● బీసీలకు 42% రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు జరగవు ● జులై 17 నుంచి రైలురోకోకు బీఆర్ఎస్ సిద్ధం: బీసీ ● రిజర్వేషన్ల కోసం అల్టిమేటం గోదావరి–బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకోండి: సీఎం రేవంత్‌కు కవిత డిమాండ్



## FASTag పై కేంద్రం సంచలన నిర్ణయం.. రూ.3వేలకే ఏడాది పాటు ట్రిప్స్..

దేశంలో హైవేలపై ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు ఫాస్టాగ్ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది టోల్ ప్లాజాల వద్ద వాహనదారులకు వేచి ఉంచే సమయాన్ని తగ్గించింది. అయితే తాజాగా కేంద్ర రోడ్డు రవాణా అండ్ హైవేల మంత్రిత్వ శాఖ ఫాస్టాగ్ పై కీలక ప్రకటన చేసింది. కేంద్ర ప్రకటించిన వార్షిక పాస్ ప్రజలపై భారాన్ని తగ్గించటంతో పాటు వారికి వేగవంతమైన, సులభతరమైన ప్రయాణాన్ని అందిస్తుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన ఎక్స్ పోస్టులో స్పష్టం చేశారు. అయితే ఇవి కమర్షియల్ వాహనాలకు వర్తించదని చెప్పారు

## కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా..? ఎందుకీ కక్ష..?



మా పార్టీలో 'కమ్మ' కులస్తులపై ఎందుకీ కక్ష..?.. కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా? అని సీఎం చంద్రబాబు, టీడీపీ నేతలను నిలదీశారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పల్నాడు జిల్లా పర్యటనలో రెంటపాళ్ళలో పర్యటించిన ఆయన.. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. వైసీపీ నేత నాగమల్లేశ్వరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏం పాపం చేశారని మా పార్టీలోని కాపు నేతలను ఇబ్బంది పెడుతున్నారు..? అని మండిపడ్డారు..





## సెటిల్మెంట్లకు అడ్డాగా

# పోలీస్ స్టేషన్లు

● బీఆర్ఎస్ నేత కుంటయ్య ఆత్మహత్యపై కేటిఆర్ స్పందన: ఇది సమాజానికి హెచ్చరిక ● కాంగ్రెస్ నేత భూకబ్జాతో కుంటయ్య ఆత్మహత్య: పోలీసుల పాత్రపై కేటిఆర్ తీవ్ర విమర్శలు ● పోలీసులు కాంగ్రెస్ వత్తాసుగా మారారు ● సివిల్ మ్యాటర్‌లో దూరిన పోలీసులు.. చట్టాన్ని నీరు గార్చుతున్నారు: కేటిఆర్ ● ఇవాళ కుంటయ్య.. రేపు ఇంకెవరు? ● కుంటయ్య కుటుంబానికి పూర్తిగా అండగా బీఆర్ఎస్ ఉంటుందని హామీ: కేటిఆర్

తెలంగాణలో పోలీసులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణలో పోలీసు స్టేషన్లు సెటిల్మెంట్లకు అడ్డాలుగా మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అన్యాయం జరిగిందని.. ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిపైనే కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్..'ఆత్మహత్య చేసుకున్న బీఆర్ఎస్ ఎంపీటీసీ కుంటయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల అంకుశాపూర్ ఎంపీటీసీ కుంటయ్య ఆత్మహత్య చేసుకోగా, వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా ఆదుకుంటామని కేటీఆర్ ధైర్యం చెప్పారు. అనంతరం, కేటీఆర్ మాట్లాడుతూ..'నేను ఏసీబీ విచారణలో ఉంటే నాకు ధైర్యం చెప్పాడు.. కానీ ఏమైందో తెలియదు రాత్రికి రాత్రే ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. వారి ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిలు, వారికి ఉన్న అన్ని సమస్యలు నేను చూసుకుంటాను. వారికి మాట ఇస్తున్నా. ఇదే సమయంలో పోలీసు అధికారులకు కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. పోలీసు స్టేషన్లు సెటిల్మెంట్లకు అడ్డాలుగా మారుతున్నాయి. అన్యాయం జరిగిందని మా ఎంపీటీసీ ఫిర్యాదు చేస్తే తిరిగి అతనిపైనే కంప్లైంట్ నమోదు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ నాయకుల లాగా మేము దిగజారి ప్రవర్తించలేదు' అని చెప్పుకొచ్చారు

## నేటి మాట

నువ్వు మనస్ఫూర్తిగా నవ్వాలంటే, ముందు నీ బాధతో నువ్వు ఆడుకోగలగాలి



- చార్లీ చాప్లిన్



# మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్..

● ఆపరేషన్ కగార్ ధాటికి మావోయిస్టులు బలి: ● ఏవోబీ కమిటీకి భారీ దెబ్బ ● శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేశ్, దళసభ్యురాలు అరుణ మృతి

'ఆపరేషన్ కగార్' మావోయిస్టుల పాలిట శరాఘాతంలా మారింది. ఓ వైపు కాల్పుల విరమణ కోసం పౌర సమాజం నుంచి ఒత్తిడి పెరుగుతున్నా కూడా వరుస ఎన్‌కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల సరిహద్దులో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొండమొదలు, చింతకూరు, కొయ్యలగూడెం అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు.



# కాంగ్రెస్ అంటేనే కరెంట్..

● విద్యుత్ సిబ్బంది సేవలపై డిప్యూటీ సీఎం ప్రశంసలు ● విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి రూ. కోటి బీమా ● రైతుల కోసం ఏటా రూ.11,500 కోట్ల విద్యుత్ సబ్సిడీ: డిప్యూటీ సీఎం భట్టి ● కాంగ్రెస్‌ను విమర్శిస్తున్న వారు అజ్ఞానం చూపుతున్నారు : మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణలో విద్యుత్ సబ్సిడీ కోసం ప్రభుత్వం మొత్తం 13 వేల 992 కోట్ల రూపాయలు చెల్లించినట్లు డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క తెలిపారు. బుధవారం ఖమ్మంలో విద్యుత్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ అవసరాలకు ప్రభుత్వం చెల్లిస్తున్న సబ్సిడీ ఖర్చును వివరించారు.

# మీది గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ గవర్నమెంట్: సీఎం రేవంత్

మీది (గూగుల్) ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ గవర్నమెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియాలో మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను బుధవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు, గూగుల్ ప్రతినిధులతో కలిసి సీఎం రేవంత్ ప్రారంభించారు . ఇండియాలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ సెంటర్ ను హైదరాబాద్ లో ప్రారంభించడం విశేషం. ప్రపంచంలో ఇప్పటి వరకు 4 సెంటర్లు ఉండగా.. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన సెంటర్5వది. 2024 అక్టోబర్ లో అమెరికా పర్యాటనలో భాగంగా తెలంగాణలో సెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నారు సీఎం రేవంత్. అందులో భాగంగా ఎంవోయూ కుదుర్చుకున్నారు. నిర్మాణం పూర్తి కావడంతో బుధవారం ప్రారంభించారు.గూగుల్ సేఫ్టీ సెంటర్ ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ హబ్ గా పనిచేస్తుంది. ఏఐ భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జీవితాలన్నీ డిజిటల్‌గా మారాయని.. మన ఎకానమీ.. గవర్నమెంట్ అన్ని డిజిటల్ అయ్యాయని తెలిపారు. దీంతో డిజిటల్‌గా సెక్యూర్‌గా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.

గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ హైదరాబాద్లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామని.. దీనికి ఆనంద్ మహీంద్రా చైర్మెన్?గా ఉంటున్నారని తెలిపారు. సర్టిఫికేట్‌లు ఒక్కటే కాదని.. యువతకు నైపుణ్యాన్ని కూడా అందించాలని కోరారు. రాష్ట్రంలోని– కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చబోతున్నామని చెప్పారు. గూగుల్ క్యాంపస్ 2 ఎకరాల్లో ఉంది.. కానీ మా మహిళల క్యాంపస్ మీ ఆఫీసు ముందు మూడున్నర ఎకరాల్లో ఉందని.. వాళ్ళే మీ కాంపిటీటర్స్ అని అన్నారు. ట్రాన్స్ జెండర్స్‌కు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ వ్యవస్థలోకి తీసుకున్నామని గుర్తు చేశారు.

# సర్వపాపాలు చేసింది కేసీఆర్, హరీశే: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

బనకచర్ల పై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా లేదు. మేము ఇచ్చిన ఫిర్యాదులకు కేంద్ర ప్రభుత్వం స్పందించింది. నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే ఉరి తీయ్యాల్సింది కేసీఆర్, హరీష్ రావునే. తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ ప్రయత్నం చేయలేదు. చేసిందంతా కేసీఆర్, హరీష్ రావు చేసి.. నింద మాపై మోపుతారా?. కమీషన్లకు కకుర్తిపడి తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావు. లక్ష కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వలేదు. సాగునీటి ప్రాజెక్టు పై 2లక్షల కోట్ల బిల్లులు చెల్లించారు.


ఇవాళ సాగునీటి ప్రాజెక్టుల కోసం 500 కూడా ఇచ్చే పరిస్థితి లేదు. మనుషులు చనిపోతే హరీష్‌రావు కళ్లలో పైశాచిక ఆనందం వెళ్లబుచ్చుతారు. పేదలు ఎవరైనా చనిపోతే ఒక్క రూపాయి పేదలకు ఇవ్వలేదు. హరీష్ రావు చిల్లర ప్రయత్నాలు మానాలి. 2016 అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ మినిట్స్ చూసి తలకాయ ఎక్కడ పెట్టుకుంటాం హరీష్ రావు. ఢిల్లీ వెళ్తే తప్పేంటి.. మీరు చేసిన తప్పులు మేము స్ట్రెట్ చేస్తున్నాం. పది పైసల మిత్తికి 50వేల మిత్తికి హరీష్ రావు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే మా టార్గెట్.

తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరినైనా కలుస్తాం. బనకచర్ల పై అవసరం అయితే ప్రధాన మంత్రిని కలుస్తాం. అందరినీ కలిసిన తర్వాత కోర్టుకు సైతం వెళ్తాం. చంద్రబాబుకు నేను సూచన చేస్తునా!. కేంద్రంలో పలుకుబడి ఉండొచ్చు.. ప్రధాని ఏదైనా వినొచ్చు అనుకుంటే మీ భ్రమ. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎక్కడివరకైనా వెళ్తాం. మేము తెలంగాణ ప్రజల కోసం కోర్టుకు అయినా వెళ్తాం. 968 టీఎంసీల నీళ్లను తెలంగాణ వాడుకోవడానికి బ్లాంకెట్‌గా అనుమతి ఇవ్వాలి" అని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# మారేడుమిల్లిలో భారీ ఎన్‌కౌంటర్..

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే బుధవారం ఉదయం వారికి మావోయిస్టులు ఎదురుపడగా.. ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి.




ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ , మావోయిస్టు ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్, మావోయిస్ట్ పార్టీ అగ్రనేత చలపతి భార్య అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆమెపై రూ.20 లక్షల రివార్డు కూడా ఉంది. అదేవిధంగా ఈ కాల్పుల్లో మరో దళ సభ్యుడు అంజు మృతి చెందినట్లుగా తెలుస్తోంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మూడు %ాఖ%-47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించనున్నారు.

ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చలకు..

కాగా, గాజర్ల రవి అలియాస్ గణేశ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల . ఆయన సోదరులు ఆజాద్ అలియాస్ గాజర్ల సారయ్య, ఐతు అలియాస్ గాజర్ల అశోక్ లు కూడా మావోయిస్టు పార్టీలో పని చేశారు. ఆజాద్ గతంలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా.. మరో సోదరుడు అశోక్ కొన్నేళ్ల క్రితం పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004, అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరఫున ప్రతినిధిగా తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ పాల్గొన్నారు. ఆ శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో రవి కీలక పాత్ర పోషించారు. ఆయనపై రూ.25 లక్షల రివార్డు కూడా ఉంది.

# బైబిల్ మీద ఒట్టు ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం



తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఫోన్ ట్యాపింగ్ జగన్, కేసీఆర్ ఇద్దరు కలిసి ఫోన్ ట్యాపింగ్ స్కెచ్ వేశారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు.బైబిల్ మీద ప్రమాణం చేసి చెప్తున్న..ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం..తన ఫోన్, తన భర్త, కుటుంబ సభ్యులను ట్యాపింగ్ చేశారన్నారు షర్మిల. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో దర్యాప్తు ముమ్మరం చేయాలని షర్మిల కోరారు. రెండు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలన్నారు షర్మిల. అనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి.. రక్త సంబంధం కూడా చిన్నబోయింది. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు వైవీ సుబ్బారెడ్డే స్వయంగా చెప్పారని.. ఆనాడు ట్యాపింగ్ జరిగిన ఓ ఆడియోను నాకు వినిపించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తానన్నారు షర్మిల. జగన్ తన సొంత మేనల్లుడు,మేన కోడలు ఆస్తి కాజేసే అంశంలో సుబ్బారెడ్డితో అబద్ధాలు చెప్పించాడని ఆరోపించారు షర్మిల. ఇలాంటి పరిస్థితిలో వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకుంటాడు అనుకోను..ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికైనా వస్తా..ఏ విచారణను అయినా ఎదుర్కొంట అని వైఎస్ షర్మిల అన్నారు.

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకుంటాం : ఎమ్మెల్సీ కవిత

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేడు కవిత జాతీయ మీడియా మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్ అంశం తేలకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని చూస్తే ఊరుకోబోమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాకే పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని, లేని పక్షంలో ఎన్నికలను అడ్డుకుంటామని కాంగ్రెస్ సర్కారుకు అల్టిమేటం జారీ చేశారు. ప్రతీ వార్డులో తాము వందల నామినేషన్లు వేస్తామని, బీసీ రిజర్వేషన్లకు సీఎం రేవంత్ రెడ్డి అనుమతి తీసుకొని వస్తేనే నామినేషన్ వేయనిస్తామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో మండలిలో ఆమోదించి కేంద్రానికి పంపించామని, పార్లమెంటులో కేంద్రం దీనిని ఆమోదించకపోతే దేశవ్యాప్త నిరసనలకు దిగుతామని అన్నారు. జులై రెండవ వారం వరకు కేంద్రానికి గడువు ఇస్తున్నామని, ఆలోపు అనుమతి ఇవ్వకపోతే జులై 17 నుంచి రైలురోకో లు చేపడతామని హెచ్చరించారు. ఇక ఏపీ నిర్మించ తలపెట్టిన గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్, బొల్లాపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుకోవాలని కవిత డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ పై కవిత స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ ఆపివేసి మావోయిస్తులతో శాంతి చర్చలు జరపాలని అన్నారు. ఎన్కౌంటర్లు అమానవీయ చర్యలు అని, ఈ ఆపరేషన్‌ను తమ పార్టీతో సహ తెలంగాణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు తొలి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరెంట్..

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో రైతులు 29 లక్షల పంపు సెట్లు వాడుతున్నారని.. రైతుల పక్షాన ప్రతి సంవత్సరం రూ.11 వేల 500 కోట్లు కడుతున్నామని భట్టీ చెప్పారు. అదే విధంగా ప్రజలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకాం 200 యూనిట్లకు ప్రజల తరఫున 5 లక్షల 70 వేల132 కుటుంబాలకు 2 వేల293 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. ఇక రాష్ట్రాలోని 29 వేల 18 విద్యా సంస్థలకు198 కోట్లు కట్టినట్లు చెప్పారు. అంటే మొత్తం దాదాపు 14 వేల కోట్లు సబ్సిడీ కోసం ప్రభుత్వం చెల్లించినట్లు చెప్పారు.

కరెంట్ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే కరెంట్:

కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని మిడిమిడి జ్ఞానంతో విపక్షాలు విష ప్రచారం చేశాయని.. కానీ కాంగ్రెస్ అంటేనే కరెంట్....కరెంట్ అంటేనే కాంగ్రెస్.. అని డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కరెంటు ఉత్పత్తి కోసం పదేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా కట్టలేదని విమర్శించారు.

భవిష్యత్ తరాలకు కరెంట్ అవసరం ఉందని.. అది విస్మరించి 10 ఏళ్లలో ఎనర్జీ పాలసీ ని తుంగలో తొక్కారని అన్నారు. కేవలం 15 వేల మెగావాట్ల సరఫరా చేయగలిగారని చెప్పారు. కానీ తాము అధికారంలోకి వచ్చాకా 20 వేల మెగావాట్ల విద్యుత్ను ఇచ్చామని అన్నారు.

రాష్ట్రంలో ఎక్కడా నిమిషం కరెంట్ కట్ కాకుండా ఇచ్చామని..ఇస్తున్నామని గుర్తు చేశారు. 2030 నాటికి 33 వేల 773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ని ఇవ్వబోతున్నామని అన్నారు. రూ.180 వేల కోట్లు పెట్టుబడి పెట్టీ ప్రాజెక్ట్స్ పెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అందుకోసం ప్రపంచ దేశాల్లో నూతనంగా వస్తున్న ప్రాజెక్టులను అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణలో 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇస్తున్నట్లు భట్టీ చెప్పారు. ఎక్కడో ఒక చోట ట్రిప్ అవుతుందని అది సహజమని అన్నారు. విద్యుత్ సమస్యల కోసం1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయొచ్చునని సూచించారు.

విద్యుతు ఉద్యోగుల రక్షణ కోసం త్వరలో విద్యుత్ అంబులెన్స్ లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు భట్టీ. రక్షణ చర్యలకు కావాల్సిన సదుపాయాలు ఈ వాహనంలో ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది కి రక్షణ వస్తువులను అందజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల బీమా ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా చెప్పారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

# కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా..? ఎందుకీ కక్ష..?

మొదటి పేజీ తరువాయి

ఏం పాపం చేశారని వల్లభనేని వంశీని ఇన్ని రోజులుజైల్లో పెట్టారు.. ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో జైలుకు పంపిస్తున్నారు.. ఏం పాపం చేశారని కొడాలి నానిని హెరాస్ చేస్తున్నారు.. దెందులూరు కు చెందిన అబ్బయ్యచౌదరిపై తొమ్మిది కేసులు పెట్టారు.. దేవినేని అవినాష్ కమ్మ సామాజిక వర్గంవాడని కేసులమీద కేసులుపెట్టి హింసిస్తున్నారు.. తలశిల రఘురాం ఎమ్మెల్సీ పై ఏం చేశారని మూడు కేసులు పెట్టారు.. ఎంవీవీ సత్యనారాయణ మాజీ ఎంపీని వ్యాపారాలు చేసే అవకాశం లెకుండా చేశారు.. నంబూరు శంకరరావు మాజీ ఎమ్మెల్యే పై తప్పుడు కేసులు పెట్టారు.. బొల్లా బ్రహ్మానాయుడు, శివకుమార్ పై తప్పుడు కేసులు పెట్టారని దుయ్యబట్టారు వైఎస్ జగన్..

శివకుమార్ కాలేజీకి ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వలేదు.. పోసాని మా పార్టీ సానుభూతి పరుడని నెలరోజులు జైల్లో పెట్టారు.. సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్ కు చెందిన భూమిని వెనక్కి తీసుకున్నారని విమర్శించారు వైఎస్ జగన్.. మంగళగిరికి చెందిన రాజ్ కుమార్ కమ్మ, పాలేటి కృష్ణవేణిని పెళ్ళి చేసుకున్నాడు.. రాజ్ కుమార్ ను మోకాళ్లపై కూర్చోబెట్టి క్షమాపణ చెప్పించారు.. ఇంటూరు రవికిరణ్ పై పంతొమ్మిది తప్పుడు కేసులు పెట్టారు అని మండిపడ్డారు.. కమ్మవారంటే నీకు ఊడిగం చెయ్యాలా? మీరు దోచుకునేందుకు%ా% మీ అన్యాయాలను వేలెత్తి చూపిస్తే వేధిస్తారా? చంద్రబాబు ను వ్యతిరేకిస్తే వేధింపులే.. ఒక్కటే చెబుతున్నా.. రేపు ప్రెస్ మీట్ పెట్టి చంద్రబాబు, రాష్ట్రంలో జరుగుతున్నవాటిపై మాట్లాడుతా.. చంద్రబాబు, వారికి వత్తాసు పలుకుతున్న వారికి చెబుతున్నా.. రేపు మా ప్రభుత్వం వచ్చాక సినిమా చూపిస్తా.. మీరు తప్పుల్లో భాగస్వామ్యం కావవద్దు.. మిమ్మల్నికూడా బోనెక్కుస్తా.. నాగమల్లేశ్వరావు తండ్రి వెంకటేశ్వర్లు కేసుపెట్టినా ఎవరూ పట్టించుకోలేదు.. చంద్రబాబు పాలనలో ఎవరూ సంతోషంగా లేరు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని వ్యాఖ్యానించారు మాజీ సీఎం వైఎస్ జగన్..

# రైతుల చేతులకు సంకెళ్ళు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం : హరీష్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా పోరాడిన రైతులను అరెస్టు చేయడమే కాకుండా నేరస్తుల లాగ రైతులకు చేతులకు సంకెళ్ళు వేయడం ఏమిటని మండిపడ్డారు. లగచర్ల నుంచి రాజోలి దాకా ఇలాంటి ఘటనలే పునరావృత్తం అవుతున్నాయని అన్నారు. రైతు చేతులకు సంకెళ్లు వేయడం, పౌర హక్కుల నేతలపై నిర్బంధాలు విధించడం.. సీఎం రేవంత్ రెడ్డి గారూ ఇవేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం ఆనవాళ్ళు అంటూ ప్రశ్నించారు.



పెద్ద ధన్వాడలో గత కొన్ని నెలలుగా ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అనేక గ్రామాల ప్రజలపై అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని అన్నారు. రైతులకు సీఎం భేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే అన్నదాతలే రేవంత్ కు గట్టిగా బుద్ధి చెబుతారని హరీష్ రావు అన్నారు.

# FASTag పై కేంద్రం సంచలన నిర్ణయం.. రూ.3వేలకే ఏడాది పాటు ట్రిప్స్.. పూర్తి వివరాలు

మొదటి పేజీ తరువాయి

ఆగస్టు 15, 2025 నుంచి వార్షికంగా ఫాస్టాగ్ పాస్ కోసం రూ.3వేలు చెల్లిస్తే 200 ట్రిప్స్ ప్రయాణించవచ్చని గడ్కరీ వెల్లడించారు. ఫాస్టాగ్ నాన్ కమర్షియల్ వానహాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు కేంద్ర మంత్రి. దీని కింద జీపులు, కార్లు, వ్యాన్ల యజమానులు తమ ప్రయాణాల కోసం వార్షిక పాస్ సౌకర్యాన్ని తక్కువ ఖర్చులో వినియోగించుకోవచ్చు. దీని వ్యాలిడిటీ కొన్నప్పటి నుంచి ఏడాది లేదా 200 ట్రిప్స్ ఏది ముందుగా పూర్తయితే దానిని రవాణా శాఖ పరిగణలోకి తీసుకుంటుందని గడ్కరీ చెప్పారు.

పాస్ యాక్టివేషన్, రెన్యూవల్ కి సంబంధించిన ప్రక్రియను త్వరలోనే రాజమార్గ్ యాత్ర యాప్, ఎన్ హెచ్ఏఐ వెబ్ సైట్ లో అందుబాటులోకి తీసుకొస్తామని గడ్కరీ చెప్పారు. అలాగే 60 కిలోమీటర్ల లోపు టోల్ ప్లాజాలను కలిగి ఇబ్బంది పడుతున్న చాలా మంది వాహనదారులకు ప్రస్తుతం తీసుకొస్తున్న వార్షిక పాస్ పరిష్కారంగా నిలుస్తుందని గడ్కరీ వెల్లడించారు.

# తెలంగాణలో భూ వివాదాల పరిష్కారానికి త్వరలో ల్యాండ్ ట్రిబ్యునల్

రాష్ట్రంలో భూ సమస్యలన్నింటినీ కలెక్టర్ స్థాయిలోనే పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది. త్వరలోనే ల్యాండ్ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాని అంశాలు, న్యాయం జరగలేదని ఎవరైనా రైతులు భావిస్తే ల్యాండ్ ట్రిబ్యునళ్లను ఆశ్రయించే వెసులుబాటు ఉన్నది.

అయితే, ఇప్పుడు రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న సమస్యల ఆధారంగా ఎక్కడ ఎన్ని ల్యాండ్ ట్రిబ్యునళ్లు అవసరం? జిల్లాకు ఒకటి వేయడమా లేక మూడు, నాలుగు జిల్లాలకు ఒక ల్యాండ్ ట్రిబ్యునళ్లు పెట్టడమా? అనేదానిపై తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. వాస్తవానికి గతంలో ఆర్వోఆర్ –2020లో అప్పీళ్ల వ్యవస్థ లేకపోవడం వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఏ చిన్న సమస్య రిజెక్ట్ అయినా సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి. లాయర్లకు ఫీజులు చెల్లించలేక, కోర్టుల్లో నెలలు, ఏళ్ల తరబడి వేచి చూడలేక రైతులు నానా అవస్థలు పడ్డారు.

ఈ సమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం భూ భారతి చట్టంలో అప్పీళ్ల వ్యవస్థను పటిష్టం చేసింది. ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో అప్పీళ్లు ఏర్పాటు చేయడంతో ఒక స్థాయిలో కాకపోయిన రెండో స్థాయిలో సమస్యకు పరిష్కారం లభించనున్నది. అంతేకాకుండా ల్యాండ్ ట్రిబ్యునళ్ల ఏర్పాటును కూడా మార్గదర్శకాల్లో వెల్లడించారు. వీటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. అప్పీళ్ల వ్యవస్థలో భాగంగా, తహసీల్దార్ ఆర్డర్‌పై రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)కు 30 రోజుల్లో అప్పీల్ చేసుకోవచ్చు. అలాగే, ఆర్డీవో ఆర్డర్‌పై జిల్లా కలెక్టర్‌కు 60 రోజుల్లో అప్పీల్ చేసుకోవచ్చు.

ఇది మొదటి అప్పీల్ కాగా, రెండో అప్పీల్‌లో ఆర్డీవో ఆర్డర్‌పై జిల్లా కలెక్టర్‌కు, కలెక్టర్ ఆర్డర్‌పై ల్యాండ్ ట్రిబ్యునల్‌కు 30 రోజుల్లో అప్పీల్ చేసుకోవచ్చు. దీంతో సీసీఎల్ ఏ వరకు రావాల్సిన అవసరం ఉండదు. వాస్తవానికి భూ భారతి చట్టంలో వికేంద్రీకరించిన అధికారాలతో కొన్ని పట్టాదారు పాసు పుస్తకాల్లో మార్పులకు సంబంధించిన మాడ్యూల్స్ అప్లికేషన్ సీసీఎల్ ఏ వరకు రావాల్సిన అవసరం లేదు. అయితే, ఇప్పటికీ సీసీఎల్ ఏ వరకు ఆ అప్లికేషన్లు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ స్థాయిలో అప్రూవల్ అయిన దరఖాస్తులు సీసీఎల్ ఏ ఆమోదం తీసుకోవాల్సిన అవసరం

లేదని, ఫలితంగా అప్లికేషన్ డిస్పోజ్ ఇంకా ఆలస్యం అవుతుందని అంటున్నారు. సీసీఎల్‌ఏకు ఆ ఆప్షన్ ఎందుకు ఇచ్చారనే దానిపై కారణాలు తెలియరాలేదు. ఇంతకు ముందు ఉన్న రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ ఆప్షన్ సూచించినట్లు తెలిసింది.

రెవెన్యూ సదస్సులకు భారీగా అప్లికేషన్స్

ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. దీంతో పెద్ద ఎత్తున భూ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయనే విషయం స్పష్టమవుతున్నది. ఇప్పటికే భూ సమస్యలకు సంబంధించిన అప్లికేషన్లు 5 లక్షలు దాటాయి. వచ్చే రెండు నెలల్లో వీటన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకోసం ఆగస్టు 15 గడువుగా పెట్టుకున్నది. ఇందులో భాగంగానే కలెక్టర్లకు ఏయే భూ సమస్యకు క్లారిటీ అవసరమో స్పష్టం చేయనున్నారు. ఈ నెల 20 వరకు రెవెన్యూ సదస్సులు కొనసాగనున్నాయి. అందులో వచ్చిన సమస్యలను కేటగిరీలవారీగా చేసి పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది.

# ఏపీ విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోంది: ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టు పై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ విభజన చట్టాన్ని కూడా ఉల్లంఘిస్తోంది. బనకచర్లపై ఏపీ కేంద్రానికి ప్రీ ఫీజబులిటీ రిపోర్టు ఇచ్చింది. ఏపీ రిపోర్టుపై స్పందించాలని కేంద్రం మమ్మల్ని అడింగింది. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ప్రాథమికంగా అభ్యంతరాలు తెలుపుతూ కేంద్రానికి లేఖ రాశాం. పూర్తి స్థాయి నివేదికను కేంద్రానికి మేం సమర్పిస్తాం. సీఎం రేవంత్ రెడ్డి నేను ఢిల్లీ వెళ్లి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ను కలిసి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై ఇవాళ రాష్ట్ర సచివాలయంలో అఖిలపక్ష ఎంపీలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర మంత్రులు దూరం..ఈ పీపీటీకి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా బీఆర్ఎస్ నుంచి ఎంపీ రవిచంద్ర, బీజేపీ నుంచి ఎంపీలు డీకే అరుణ, రఘునందన్ రావు, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ ఎంపీలు సురేష్ షట్కర్, రఘురాం రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రేణుకా చౌదరి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరామ్ నాయక్, మల్లు రవి, గడ్డం వంశీ కృష్ణ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు వివరాలను సభ్యులకు ఉత్తమ్ వివరించారు. బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రీ ఫీజబిలిటీ నివేదిక సమర్పించిందని చెప్పారు. బనకచర్లపై ఎంపీల అభిప్రాయాలు చాలా కీలకం అన్నారు. కాగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కు మంత్రి ఉత్తమ్ స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించినా వారు హాజరుకాలేదు. బనకచర్ల రిజర్వాయర్ ప్రాకాశం జిల్లాలో పెన్నా బేసిన్ లో ఉంది. గోదావరి జలాలను పెన్నా బేసిన్ లోకి తరలించాలని ఏపీ భావిస్తోంది. పెన్నాలోకి గోదావరి జలాలు తరలించి రాయలసీమకు నీరు ఇచ్చే ప్రణాళికతో ఉంది. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా బేసిన్ లోకి తరలిస్తున్నారు. గోదావరి–బనకచర్లను అనుసంధానించి 200 టీఎంసీలు వాడుకునేందుకు ఏపీ ప్రణాళికలు చేస్తోంది. రోజుకు మూడు టీఎంసీలు తరలించే 7.41 లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రణాళికతో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం గోదావరి, కృష్ణ యాజమాన్య బోర్డులతో పాటు ఈ బేసిన పరివాహక ప్రాంతాలు కలిగిన రాష్ట్రాలకు పంపించింది. 15 రోజుల్లో మీ అభిప్రాయాలను చెప్పాలని కోరారని చెప్పారు. ఈ ప్రాజెక్టును అభ్యంతరం చెబుతూ ప్రాథమికంగా లిఖితపూర్వకంగా తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. ఈ బనకచర్ల ప్రాజెక్టు ప్రపోజల్ వల్ల విభజన చట్టం ఉల్లంఘించినట్లు అవుతున్నదన్నారు. ఈ ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకోవడమే తెలంగాణ ప్రయోజానాలు దెబ్బతీస్తుందన్నారు.

రోజుకు 3 టీఎంసీలు తరలించే ప్లాన్:

బనకచర్ల రిజర్వాయర్ ప్రాకాశం జిల్లాలో పెన్నా బేసిన్ లో ఉంది. గోదావరి జలాలను పెన్నా బేసిన్ లోకి తరలించాలని ఏపీ భావిస్తోంది. పెన్నాలోకి గోదావరి జలాలు తరలించి రాయలసీమకు నీరు ఇచ్చే ప్రణాళికతో ఉంది. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా బేసిన్ లోకి తరలిస్తున్నారు. గోదావరి–బనకచర్లను అనుసంధానించి 200 టీఎంసీలు వాడుకునేందుకు ఏపీ ప్రణాళికలు చేస్తోంది. రోజుకు మూడు టీఎంసీలు తరలించే 7.41 లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రణాళికతో ఉన్నారు.

క్రాంతి
epaper.krtvnews.com

# తెలంగాణ

## దళితులకు ఇచ్చిన భూమిని గురించి భూస్వాములకు దారి ఇవ్వాలన్న ప్రతిపాదనను విరమించుకోవాలి

**● దళితులను కులం పేరుతో తిట్టి కాళ్లు మొక్కించుకున్న సత్తిరెడ్డిని, ఉదయరాజి రెడ్డిని అరెస్టు చేయాలి**

మోత్కూర్, 18 జూన్ (క్రాంతి న్యూస్): నక్షబాటను ఆక్రమించుకున్న అగ్రకుల భూస్వాములకు మద్దతుగా దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని గుంజి దారి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న రెవెన్యూ అధికారుల ప్రతిపాదన. విరమించుకోవాలని, దళితులను నానా బూతులు తిట్టి కాళ్ళు మొక్కించుకున్న కట్కూరి సత్తిరెడ్డిని, మానసికంగా ఇబ్బందులు పెడుతున్న ఉదయ రాజిరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘాల ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన కొంపల్లి గంగయ్య, కొంపల్లి శ్రీరాములు, కొంపల్లి స్వామి కి ఇచ్చిన ప్రభుత్వ భూమిని పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ, పాలడుగు గ్రామానికి చెందిన కొంపల్లి పోషయ్య తండ్రి చెన్నయ్య 60, 70 సంవత్సరాలుగా సర్వే నెంబరు 81 లోని 4 ఎకరాల పైగా భూమిని కబ్జా కాస్తులో ఉంటూ, ఆ భూమిలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకొని జీవించారని దానిని గుర్తించిన ప్రభుత్వము పోషయ్యకు 1996లో 2 ఎకరాల 32 గుంటల భూమికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి పాస్ బుక్కులు కూడా ఇచ్చారని అన్నారు.పోషయ్యకు సంబంధించిన ముగ్గురు కుమారులైన శ్రీరాములు, గంగయ్య, స్వామిలకు సమానంగా పంపిణీ చేయగా ఆ భూమిని వాళ్లు సేద్యానికి పనికొచ్చే భూమిని సేద్యం చేసుకుంటు మిగతా భూమిలో తమ పశువులను మేపుకుంటున్నారని అన్నారు. భూమి పక్కన ఉన్న లోకసాని ఉదయరాజు రెడ్డి, కట్కూరి సత్తిరెడ్డిలకు ఈ భూమిని ఆక్రమించుకోవాలనే వక్రబుద్ధితో నక్షబాటను వదిలి దళితులకు ఇచ్చిన భూమి నుండి దారి కావాలని గత సంవత్సరము నుండి నానా ఇబ్బందులు పెడుతున్నారని, కులం పేరుతో అవమానిస్తున్నారని నర్సింహా ఆవేదన వెలిబుచ్చారు. ఇబ్బందులు పెడుతున్న భూస్వాములను నుండి రక్షణ కల్పించి మా భూముని కాపాడాలని జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులకు కొంపల్లి గంగయ్య పలుమార్లు దరఖాస్తు పెట్టుకొని తన బాధను చెప్పుకుంటే దళితుడైన గంగయ్య కు సహకరించకపోగా మోత్కూరు మండల డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐ దాసరి శ్రీనివాస్ కొంపెల్లి గంగయ్య కుటుంబాన్ని బెదిరిస్తూ బాట ఇవ్వాలని ఇబ్బందులు పెట్టడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు. సత్తిరెడ్డి గంగయ్య భూమిలో జెసిపి తెచ్చి తొవ్వుతావుంటే వద్దని గంగయ్య అన్న కొంపల్లి శ్రీరాములు కాళ్లు మొక్కిన కనికరించకపోగా నానా బూతులు కులం పేరుతో తిట్టి ఇబ్బందులు పెట్టిన సత్తిరెడ్డి పై ఇప్పటికైనా చట్టపరమైన చర్య తీసుకోవాలని నర్సింహ డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ దళితులకు రక్షణ లేదని ఆవేదన వెలిబుచ్చారు. చట్టాలు కాపాడవలసిన అధికారులు కూడా అగ్రకుల భూసాములకే వంత పాడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సెంటు భూమి లేక ప్రభుత్వ భూమి ఆధారంగా బతుకుతున్న గంగయ్య కుటుంబానికి అండగా ఉండవలసిన అధికారులు భూస్వాముల పక్షాన ఉంటే ఎట్లా అని ప్రశ్నించ్చారు. ఇప్పటికైనా గతంలో దత్తప్పగూడెం నుండి పొలాలకు వెళ్లడానికి ఉన్న పాత నక్షబాటను పునరుద్ధరించాలని, దళితుల భూములను తీసుకోవాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను విరమించుకోవాలని లేకపోతే ఈ నెల 20న దళితులను సమీకరించి మోత్కూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ నర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, గుంటోజి శేఖర్, బీఎస్పీ జిల్లా నాయకులు కొంగరి బాలరాజు, బాధితులు కొంపల్లి గంగయ్య, శ్రీరాములు, స్వామి, ముత్తమ్మ, గ్రామ ప్రజలు ముత్తయ్య బుచ్చయ్య స్వామి అంజయ్య ప్రవీణ్, యాదగిరి, ఎడ్ల నరేష్ , గంటపాక రాం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్ రెడ్డి సగం కాంగ్రెస్.. సగం భారాస: ఎంపీ ధర్మపురి అర్వింద్



హైదరాబాద్,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయమేంటో చెప్పామంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సమాధానం లేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. డైవర్షన్ రాజకీయాల కోసం ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "భాజపా భరోసా కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించాం. అనేక మంది దివ్యాంగులు వచ్చి తమ సమస్యలు తెలిపారు. వారికి ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. ప్రతి పల్లెలో కాంగ్రెస్ ఇమేజ్ భూస్థాపితం అయింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సగం కాంగ్రెస్.. సగం భారాస. కేసీఆర్ డైరెక్షన్‌లో తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు ఆయన చేస్తున్న పని పవర్ పాయింట్ ప్రజంటేషన్. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాటకాలాడుతున్నారు. భాజపాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నన్ను సిట్ పిలవలేదు. మహేశ్‌కుమార్ గౌడ్ ఫోన్ ఎందుకు ట్యాపింగ్ చేశారో అర్థం కావడం లేదు" అని అర్వింద్ వ్యాఖ్యానించారు.

## బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు




హైదరాబాద్,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):బేగంపేట ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు కాల్ తీవ్ర కలకలం రేపింది. బుధవారం 10:30 గంటలకు బేగంపేట్ విమానాశ్రయంలో బాంబు ఉన్నట్లు కొందరు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇవ్వగా.. వెంటనే వారు అక్కడకు చేరుకుని ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. విమానాశ్రయంలోని ఉద్యోగులందరినీ బయటకు పంపించి బాంబు స్క్వాడ్, ఎస్పీఎఫ్ పోలీసులు క్షుణ్ణంగా సోదాలు చేశారు. అయితే విమానాశ్రయంలో ఎలాంటి బాంబు లేదని.. అదంతా ఫేక్ కాల్‌గా బాంబు స్క్వాడ్ గుర్తించింది. కాల్ చేసిన నెంబర్ ఆధారంగా ఆగంతకుడిని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

హైదరాబాద్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ జోనల్, డిప్యూటీ కమిషనర్లు, ఏఎంఅండ్‌హెచ్‌ఓలు, ఎంటమాలజీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శానిటేషన్ నిర్వహణ, దోమల నివారణ, ఆస్తిపన్ను వసూళ్లపై వారితో సమీక్ష నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ దోమల నివారణకు చేస్తున్న ఫాగింగ్‌పై అసిస్టెంట్ మెడికల్ అధికారిదే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు.



సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఏఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో యాంటీ లార్వా పనులు చేపట్టాలన్నారు. డెంగీ వ్యాధి ప్రబలిన జాబితాను బస్తీ దవాఖానా, పీహెచ్‌సీల నుంచి సేకరించాలని, బాధితుల ఇంటినుంచి ఎస్‌ఓపీ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఫాగింగ్ షెడ్యూల్ సంబంధిత కార్పొరేటర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కాగా, బిల్లు కలెక్టర్‌కు ఇచ్చిన టార్గెట్ మేరకు ఆస్తిపన్ను వసూలు చేయాల్సిందేనన్నారు. బేగంపేట్, సరూర్‌నగర్‌లలో చెక్ బౌన్స్‌లు ఎక్కువ వచ్చినందున వాటిని వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు.


కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత నిబంధనలు పాటించాలని ఆదేశించారు. హొటళ్లలో ఫుడ్‌పాయిజన్ కాకుండా మటన్, చికెన్ దుకాణాలను ఫుడ్‌సేఫ్టీ అధికారులతో కలిసి తనిఖీ చేయాలని చీఫ్ వెటర్నరీ అధికారిని ఆదేశించారు. సమీక్షలో అడిషనల్ కమిషనర్లు రఘుప్రసాద్, పంకజ, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వచౌహాన్, హేమంత్ సహదేవ్‌రావు, రవికిరణ్, వెంకన్న, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## తులం బంగారం ఇచ్చింది లేదు. పెన్షన్ పెంచింది లేదు

మోత్కూర్ 18జూన్ (క్రాంతి న్యూస్): రేవంత్ రెడ్డి పాలనా పదవుల కోసమే పాలన అన్నట్లు సాగుతుందని కొనతం యాకుబ్ రెడ్డి అన్నారు. ఎన్నికలప్పుడే ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రేవంత్ సర్కార్. అమలు కానీ హామీలతో ప్రజలకు. మాయమాటలు చెప్పి గెలిచిన తరువాత హామీలు మరిచిన ప్రభుత్వం. అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావొస్తున్న తులం బంగారం ఇచ్చింది లేదు. పెన్షన్ పెంచింది లేదు హామీలు అమలు చేయ చేతగాక. ప్రజలు తిరుగుబాటు చేస్తారన్న భయంతో ప్రజలను పక్కతోవ పట్టించడానికి. కాళేశ్వరం కూలింది అంటూ దానిపై నోటీసులు.. కార్ రెసింగ్ అంటూ దీనిపై నోటీసులు ఇస్తూ రాక్షస ఆనందం పొందుతున్న రేవంత్. రానున్న ఎన్నికల్లో ప్రజలునీకు బుద్దిచెప్పడం ఖాయమన్నారు. ఢిల్లీ ప్రదక్షణలు చేయడం. ఓటుకు నోటు కేసులో తనను తాను కాపాడుకోవడంలో ఉన్న శ్రద్ధ పాలనపై లేదని కొణతం యాకుబ్ రెడ్డి విమర్శించారు.



## లైవ్‌లో కంటతడి పెట్టుకున్న జర్నలిస్టు కొమ్మినేని



క్రాంతి న్యూస్ :సాక్షి ఛానల్ లైవ్ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు కంటతడి పెట్టుకున్నారు. అమరావతి మహిళను కించపర్చిన కేసులో ఆయన అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. అయితే బెయిల్ పై విడుదల ఆయన కొమ్మినేని మళ్లీ యథావిధిగా సాక్షి ఛానల్‌లో డిబెట్ కార్యక్రమానికి హాజరయ్యారు. తన అరెస్ట్, జైలు ఘటనను గుర్తు తెచ్చుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జీవితం, వృత్తి చరమాకంలో ఇంకెతకాలం పని చేస్తానంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చెందారు.

అయితే ఈ కొమ్మినేని తీవ్ర ఆవేదన చెందడంపై కొందరు సానుభూతి తెలుపుతున్నారు. మరికొందరు జగన్ హయాంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తు చేస్తున్నారు. 70 ఏళ్ల వయసులో ఉన్న టీడీపీ అధినేత, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును కూడా అరెస్ట్ చేశారని, నిజాయితీ పరుడైతే కేసులు ధైర్యంగా ఎదుర్కోవచ్చుకదా అని కొమ్మినేని డిబెట్ నిర్వహించారు కదా, ఇప్పుడెందుకు ఏడుస్తున్నారంటూ విమర్శలు చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు అయి ఉండి అప్పుడూ, ఇప్పుడూ జగన్‌కు సానుకూలంగా పని చేయడం విడ్డూరంగా ఉందని సెటైర్లు వేస్తున్నారు. జగన్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులు అరాచకాలకు పాల్పడ్డారని అప్పుడు కొమ్మినేని ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నిస్తున్నారు.

## గోవులకు సేవ చేస్తున్న నిజమైన ముఖ్యమంత్రి మీరే: రాజాసింగ్



హైదరాబాద్,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం కొత్త గోశాలలు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించారు. దీన్ని నివారించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరారు. "మోడల్ గోశాలలు నిర్మించే నిర్ణయం చాలా మంచిది. గో రక్షణ గురించి ఒక స్పెషల్ పోలీస్ ఫోర్స్ ఏర్పాటు చేయండి. అందులో నన్ను కూడా సభ్యుడిగా నియమించండి. దేశంలోని ముఖ్యమంత్రులందరిలో గోవులకు సేవ చేసే నిజమైన ముఖ్యమంత్రి ఎవరు అని అడిగితే గుర్తుకు వచ్చే రెండో పేరు మీదే. మొదటి పేరు యోగి ఆదిత్యనాథ్, రెండో పేరు రేవంత్ రెడ్డి. ఇలాంటి పనులు చేస్తే మీకు దేశంలో మంచి గుర్తింపు వస్తుంది. తెలంగాణలో గోవధను నిషేధించాలి" అని రాజాసింగ్ కోరారు.

# లోకేష్‌ను అభినందించిన అమిత్ షా..



న్యూఢిల్లీ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంత్రి సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాల పాటు కేంద్రమంత్రితో లోకేష్ చర్చించారు. ఇందులో భాగంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రమంత్రికి లోకేష్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు. అనంతరం ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

కాగా.. బుధవారం ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను మర్యాదపూర్వంగా కలిశారు మంత్రి లోకేష్. సుమారు గంటపాటు వీరి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉపరాష్ట్రపతికి వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని ఉపరాష్ట్రపతిని మంత్రి లోకేష్ కోరారు. మంత్రితో పాటు ఉపరాష్ట్రపతిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్, బైరెడ్డి శబరి కలిశారు.

# నెలరోజుల తర్వాత విశాఖలో భయ్యా సన్నీ ప్రత్యక్షం



విశాఖపట్నం,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్ సింహాచలంలో ప్రత్యక్షమయ్యాడు. దాదాపు నెలరోజుల తర్వాత విశాఖపట్నం చేరుకున్న సన్నీ.. సింహాచలం అప్పన్నను దర్శించుకుని.. గుడి గోపురం ముందర నమస్కారం పెడుతూ ఫోటోలు దిగారు. అంతే కాకుండా 'నేను వచ్చేశాను' అంటూ ఆ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో భయ్యా సన్నీ పోస్టు చేశాడు. దీంతో అతడు కనిపించకుండాపోయాడు అనే వార్తలకు తెరబడినట్లైంది.

నెల రోజుల క్రితం చెన్నై ఎయిర్‌పోర్టులో సన్నీ భయ్యా కనిపించకుండా పోయాడు. చెన్నై ఎయిర్‌పోర్టులో దిగగానే ఎన్ఐఏ అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. పాకిస్థాన్‌కు వెళ్లి దుబాయ్ మీదుగా చెన్నైకి చేరుకున్న యూట్యూబర్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్ట్ చేసిందంటూ ప్రచారం జరిగింది. పాకిస్థాన్ ఐఎస్ఐకి స్పైగా పనిచేశారని సన్నీభయ్యాపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే యూట్యూబర్‌ను ఎన్ఐఏ అదుపులోకి తీసుకుందని రహస్యంగా విచారిస్తోందంటూ వార్తలు రావడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాకుండా కుటుంబసభ్యులు, స్నేహితులుకు కూడా సన్నీ గురించి ఎలాంటి సమాచారం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

అయితే ఇదే అవకాశంగా మార్చుకున్న ప్రపంచ యాత్రికుడు అన్వేష్... సన్నీ భయ్యా పాకిస్థాన్ గూఢాచారి అని.. ఇవే ఆధారాలు అంటూ కొన్ని వీడియోలను సోషల్ మీడియాలో పెట్టడం తీవ్ర రచ్చకు దారి తీసింది. సన్నీ భయ్యా ఎన్ఐఏ అదుపులో ఉన్నాడంటూ చెప్పుకొచ్చాడు. అయితే ఇప్పుడు తాజాగా నెల రోజుల తర్వాత విశాఖలో ప్రత్యక్షమయ్యాడు సన్నీ భయ్యా. సింహాచలంలో ఫోటోలు దిగి 'నేను వచ్చేశాను' అంటూ ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో సన్నీ భాయ్ మిస్సింగ్ అంటూ వచ్చిన వార్తలకు ఎండ్ కార్డ్ పడింది.

# బారికేడ్లు తోసేస్తూ అంబటి రాంబాబు హల్‌చల్



పల్నాడు ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి.. వైయస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా పర్యటనలో కీలక సంఘటనలు జరిగాయి. వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఒక వృద్ధుడు మరణించగా.. తాజాగా ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన రచ్చ ఇప్పుడు వైరల్ గా మారింది. పోలీసులతో గొడవపడ్డ... వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు... కాస్త ఓవర్ గా రియాక్ట్ అయ్యారు.

జగన్మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పల్నాడు జిల్లా సరిహద్దుల్లో పోలీసులు భారీగా ఆంక్షలు విధించారు. ప్రతిచోట బారికేడ్లు పెట్టి మరి వైసీపీ నేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ.. చెదురు మదురు గొడవలు జరిగాయి. ముఖ్యంగా కంటేపూడి వద్ద వైసీపీ పార్టీ నాయకుల వాహనాలను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వైసిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు... రెచ్చిపోయారు.

తన వాహనంలో నుంచి దిగి బారికేడ్లను తొలగించాలని పోలీసులతో గొడవ పెట్టుకున్నారు అంబటి రాంబాబు. పోలీసులు వినకపోవడంతో కార్యకర్తలతో కలిసి వాటిని నెట్టేశారు. దీంతో అంబటి రాంబాబు వర్గీయులు, వైసీపీ నేతల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇక వాళ్ళందరినీ కంట్రోల్ చేసేందుకు.... పోలీసులు చాలా కష్టపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.

# ఇదో గేమ్ ఛేంజర్.. వారికి చాలా అనుకూలం.. డిప్యూటీ సీఎం ట్వీట్



అమరావతి ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):జాతీయ రహదారులపై ప్రయాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. భారతదేశం రహదారుల మౌలిక సదుపాయాల ప్రయాణంలో ఇదో గేమ్ ఛేంజర్ అని అభిప్రాయపడ్డారు. ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం ఈ మేరకు ఓ ట్వీట్ చేసింది. భారత్ రోడ్డు మౌలిక సదుపాయాల ప్రయాణానికి ఇదో గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయంతో వాహన యజమానులు, ముఖ్యంగా సమీప గ్రామాల నుంచి.. తరచుగా హైవేలో ప్రయాణించే వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ వ్యవస్థను ప్రవేశపెట్టినందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫాస్టాగ్ వార్షిక పాస్ టోల్ చెల్లింపులను సరళీకృతం చేయడంతో పాటుగా.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని.. ప్రైవేట్ వాహన యజమానులకు పెద్ద ఉపశమనం కలిగించే ఒక సమగ్ర, పౌర స్నేహపూర్వక సంస్కరణగా పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. "రూ. 3,000 వార్షిక పాస్ కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు.. దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన , వివాదాలు లేని హైవే ప్రయాణం వైపు ఒక అడుగు. ఇది ముఖ్యంగా టోల్ ప్లాజాల దగ్గర నివసించే ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది, వారి సమయం. భారాన్ని తగ్గిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ప్రజా-కేంద్రీకృత పాలన పట్ల గడ్కరీ నిబద్ధతను ప్రతిబింబిస్తూ ఇది నెరవేరిన వాగ్దానం." అంటూ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

మరోవైపు ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్.. స్వాతంత్ర్య దినోత్సవం రోజు (ఆగస్ట్ 15) నుంచి అందుబాటులోకి రానుంది. వాహనదారులు రూ.3 వేలు చెల్లించి ఈ ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ తీసుకోవాల్సి ఉంటుంది. యాక్టివేట్ చేసిన పాస్‌లతో ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకూ ఏది ముందు పూర్తి అయితే అప్పటి వరకూ చెల్లుబాటు అవుతుంది.

జీపులు, కార్లు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు ఈ ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ వర్తిస్తుందని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్వీట్ చేశారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు ఇది ఉపయోగపడనుంది. అలాగే లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు సుఖవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేసేందుకు వీలు కుదరనుంది.

# బాధితులు కంప్లైంట్ చేశారు.. చర్యలు తీసుకుంటాం

## : ఎస్పీ సతీశ్ కుమార్



పల్నాడు ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):మాజీ సీఎం జగన్ కాన్వాయ్‌తో పాటు మరో మూడు వెహికల్స్‌కు మాత్రమే అనుమతించామని, అయితే ఎక్కువగా తరలిరావడంతోనే సింగయ్య అనే వ్యక్తి మృతి చెందారని ఎస్పీ సతీశ్ కుమార్ తెలిపారు. లింగాయపాలెం గ్రామంలో జరిగిన ప్రమాదంపై ఆయన స్పందించారు. సింగయ్య మృతిపై బాధితులు ఫిర్యాదు చేశారని, చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జగన్ పర్యటనకు వైసీపీ నాయకులు ప్లాన్ చేశారని, 11 కాన్వాయ్‌లతో పాటు మొత్తం 30 వాహనాలల్లో వైసీపీ నాయకులు తాడేపల్లి నుంచి బయల్దేరారని తెలిపారు. రెండు రూట్లలో ప్రజలు ఉన్నారని, వాహనాలు మార్గ మధ్యలో చాలా కలిశాయని చెప్పారు. ఆ సమయంలో ప్రమాదం జరిగిందని, నల్లపాడుకు చెందిన సింగయ్య మృతి చెందారని తెలిపారు. సింగయ్యపై నుంచి ప్రైవేటు వాహనం వెళ్లిందని చెప్పారు. సింగయ్యను వెంటనే 108లో గుంటూరు జీజీహెచ్‌కు తరలించారని, చికిత్స పొందుతూ ఆయన చనిపోయారని ఎస్పీ సతీశ్ కుమార్ పేర్కొన్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సతీశ్ కుమార్ స్పష్టం చేశారు.

# ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలుపై మంత్రివర్గ ఉపసంఘం

అమరావతి,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):సుప్రీంకోర్టు ఆదేశాలు సహా ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలు అంశాన్ని అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిస్తూ ఆదేశాలిచ్చింది. పదోన్నతుల్లో రిజర్వేషన్ల నియమం, వర్తింపుపై ఇప్పటికే అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికలను పరిశీలించడం సహా సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల అమలు కోసం ఐదుగురు మంత్రులతో జీవోఎంను నియమిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

మంత్రి వర్గ ఉపసంఘంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పౌర సరఫరాశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. మంత్రులకు న్యాయపరమైన అంశాలు, పరిపాలన పరమైన అంశాల్లో తగిన సహకారం అందించేందుకు పలు విభాగాల కార్యదర్శులను ప్రత్యేక సభ్యులుగా నియమించింది. మంత్రుల సమావేశాలు, నివేదికల తయారీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు.

# 5 సంస్థల్లో 400 పోస్టులు.. సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా




మంగళగిరి,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): రాజధాని అమరావతిలోని యువత కోసం సీఆర్‌డీఏ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. సీఆర్‌డీఏ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 5 సంస్థల్లో 400 పోస్టుల భర్తీకి జాబ్ మేళా ఏర్పాటు చేశారు. తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. రాజధాని ప్రాంతంలో యువత నిరుద్యోగులుగా ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు ప్రతి నెలా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు సీఆర్‌డీఏ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అధికారులు తెలిపారు.

క్రాంతి



# ఆ విషయంలో టీటీడీకి నా పూర్తి మద్దతు.. విజయసాయిరెడ్డి



తిరుమల ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న ఓ నిర్ణయానికి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పూర్తి మద్దతు తెలిపారు. ఈ విషయంలో టీటీడీకి నా ఫుల్ సపోర్ట్ అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. అసలు విషయంలోకి వస్తే.. రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి తిరుమల శ్రీవారి పేరు పెట్టాలని టీటీడీ ధర్మకర్తల మండలి మంగళవారం జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకుంది. రేణిగుంట ఎయిర్‌పోర్టుకు శ్రీవెంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అంటూ పేరు పెట్టాలని ప్రతిపాదిస్తూ.. కేంద్ర పౌరవిమానయాన శాఖకు టీటీడీ లేఖ రాయనుంది.


ఈ విషయంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ( రేణిగుంట)కు శ్రీ వెంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అని పేరు మార్చాలన్న టీటీడీ ప్రతిపాదనకు తాను పూర్తిగా మద్దతిస్తున్నట్లు విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. టీటీడీ ప్రతిపాదించిన పేరు సరిగ్గా సరిపోతుందన్న విజయసాయిరెడ్డి.. తిరుమల శ్రీవారికి ఉన్న ప్రపంచవ్యాప్త గుర్తింపు, తిరుమల ఆధ్యాత్మిక పవిత్రతకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందన్నారు.

మరోవైపు మంగళవారం అన్నమయ్య భవనంలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో టీటీడీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ వివరాలను విలేకర్ల సమావేశంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుపతి ఎయిర్‌పోర్టు పేరు మార్పు ప్రతిపాదనతో పాటుగా విమానాశ్రయంలో ఆధ్యాత్మిక శోభను తెచ్చేందుకు ఆర్కిటెక్చర్‌ను రూపొందించనున్నట్లు తెలిపారు.

కేంద్ర మంత్రి కుమారస్వామి తిరుమలకు వంద ఈవీ బస్సులు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు, ఈ ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి వస్తే శ్రీవారి భక్తులకు ఉచిత ప్రయాణం లభిస్తుందన్నారు. అలాగే బెంగళూరులో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో సీఐఎస్ఆర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ సీఐఎస్ఆర్ ల్యాబ్‌కు లీజు పద్ధతిలో టీటీడీ స్థలాన్ని కేటాయించాలని నిర్ణయించింది. దీనిద్వారా టీటీడీ వినియోగించే నెయ్యి, నీరు, ఆహార పదార్థాల నాణ్యతను ఉచితంగా తనిఖీ చేసేందుకు అవకాశం ఉంటుంది.

# కూలిన విమానానికి మూడు నెలల క్రితమే కొత్త ఇంజిన్..!



ఇంటర్నెట్‌డెస్,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):అహ్మదాబాద్‌లో జూన్ 12న ఘోర ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఏఐ 171 దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కుడివైపునున్న ఇంజిన్‌ను మూడు నెలల క్రితమే ఓవర్ హాలింగ్ సమయంలో అమర్చినట్లు గుర్తించారు. ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ దాదాపు 12 ఏళ్ల నుంచి వాడుకలో ఉంది. చివరిసారిగా దీనికి జూన్ 2023లో మెయింటెనెన్స్ చేశారు. డిసెంబర్ 2025న మరోసారి దీనిని నిర్వహించాల్సి ఉంది.

రూ.4,000 కోట్లకు పైగా బీమా..!

ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్ లైనర్ ఇన్సూరెన్స్ కవర్‌ను సంస్థ రూ.750 కోట్ల నుంచి రూ.850 కోట్లకు పెంచింది. అంతకుముందే ఇంజిన్ రీప్లేస్ చేయడంతో ఈ నిర్ణయం తీసుకొంది.

ఇక నాన్‌లైఫ్ ఇన్స్యూరెన్స్ దిగ్గజం జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మొత్తం క్లెయిమ్‌లు 475 మిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. దేశంలో అత్యధిక ఎయిర్ బీమా క్లెయిమ్ ఇదే కావచ్చు. వీటిల్లో ప్రమాదం కారణంగా ఎయిర్ ఇండియా చెల్లించాల్సిన పరిహారం, నష్టాల చెల్లింపులు వంటివి కూడా చేరి విమానం ఖరీదు కంటే 2.5 రెట్లు అధికం కానున్నాయి. దీంతో ఈ మొత్తం 475 మిలియన్ డాలర్ల (రూ.4,091 కోట్లు)కు చేరింది. విమానం నష్టానికి 125 మిలియన్ డాలర్లు చెల్లించాల్సిఉండగా.. ప్రయాణికుల కుటుంబాలకు, థర్డ్‌పార్టీ, ఇతర వ్యక్తులకు జరిగిన నష్టాలకు, ట్రావెల్ పాలసీలు మొత్తం కలిపి మరో 350 మిలియన్ డాలర్ల అవుతాయి అని జనరల్ ఇన్స్యూరెన్స్ సీఎండీ రామస్వామి నారాయణన్ పేర్కొన్నారు.

ఈనెల 12న ఎయిరిండియా విమానం గాల్లోకి ఎగిరిన వెంటనే సమీపంలోని ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులతో సహా 270 మంది ప్రాణాలు కోల్పోయారు.

# పకడ్బందీగా గురుకులాల నిర్వహణ : డిప్యూటీ సీఎం భట్టి



ఖమ్మం ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు. గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పనితీరు, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ గురుకులాల పాఠశాలల ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి గురుకులంలో పూర్తి స్థాయిలో మెష్ జాలీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో కోటి మొక్కల వరకు పెంచుతున్నామని అన్నారు.

**విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపర్చాలి.. మంత్రి పొన్నం ప్రభాకర్**

గురుకులాల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని, ఐఐటీ, నీట్ వంటి పరిక్షలలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురుకులాలలో చేపట్టిన చర్యలు, గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ, వన మహోత్సవం కార్యక్రమంలో తాటి, ఈత,ఖర్జూర మొక్కల పెంపకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

గురుకులాల్లో మంజూరైన సీట్లు పూర్తి స్థాయిలో నింపాలని, సొంత భవనాలు లేని గురుకులాలకు అవసరమైన భూమి గుర్తించాలని, ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నగర పరిధిలో పీఎంఈ స్కీం కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ కనెక్టివిటీ బస్సుపై స్టడీ చేసి నూతన రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళా చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి: ఎఫ్ఏటీహెచ్ఐ ఛైర్మన్



హైదరాబాద్,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఫార్మా, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రతినిధులు సమావేశమయ్యారు. 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ. 8వేల కోట్లకుపైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వారు చర్చించారు.

అనంతరం ఫెడరేషన్ ఛైర్మన్ రమేష్ బాబు మీడియాతో మాట్లాడారు. "2022 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన రూ. 2వేల కోట్లను ఈ నెలాఖరు నాటికి విడుదల చేయాలి. దాదాపు మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు రాకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఫలితంగా విద్యా ప్రమాణాల నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి ప్రతి మూడు నెలలకు ఒకసారి బకాయిలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణ కీలక మలుపు.. ఈటలకు మంత్రి తుమ్మల కౌంటర్



హైదరాబాద్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):కాళేశ్వరం కమిషన్ విచారణ కీలక మలుపులు తిరుగుతోంది. దర్యాప్తులో భాగంగా మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావుతో పాటు మాజీ సీఎం కేసీఆర్ ను విచారించిన కమిషన్ తాజాగా గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించిన మంత్రివర్గ తీర్మానాల వివరాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం ఇంట్రెస్టింగ్ గా మారింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కేబినెట్ ఆమోదంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాట్ కామెంట్స్ చేశారు. బుధవారం మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గాంధీ భవన్ కు వచ్చారు. ఈ సందర్భంగా అక్కడే మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. గతంలో నేను కేబినెట్ లో ఉన్నప్పుడు కాళేశ్వరం ఫైనల్ నివేదిక రాలేదని స్పష్టం చేశారు. పెండింగ్ ప్రాజెక్ట్ లు, ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ ల పైనే సబ్ కమిటీ వేశారు. సబ్ కమిటీ కేవలం రికమండేషన్స్ చేస్తుంది అంతేనన్నారు. ప్రాణహితతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులపై సబ్ కమిటీ వేశారు మేడిగడ్డ శాంక్షన్ కేబినెట్ ముందుకు కానీ, సబ్ కమిటి ముందుకు రాలేదు. కాళేశ్వరం కమిషన్ ముందు మాజీ మంత్రి, ఎంపీ ఈటల రాజేందర్ అసత్యాలు మాట్లాడారంటూ కౌంటర్ ఇచ్చారు. నిన్న కాళేశ్వరం కమీషన్ అడిగిన లేఖ ప్రభుత్వంకు అందిందని కమిషన్ కోరిన వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చి ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు హైదరాబాద్‌ను ఎంచుకోండి: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను హైదరాబాద్ లో విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను కోరారు. డిఫెన్స్ కారిడార్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలు అనుకూలమైనవన్నారు సీఎం. ఇప్పటికే హైదరాబాద్ లో పలు డిఫెన్స్ సంస్థలున్నాయన్న సీఎం.. బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించేందుకు హైదరాబాద్ ను ఎందచుకోవాలని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధుల బృందం బుధవారం సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యింది. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డి,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ, సీఈవో డా.జైతీర్థ్ ఆర్.జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివప్రసాద్, DRDL డైరెక్టర్ జీఏ శ్రీనివాసమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు.

# మెట్రో ఫేజ్-2 అంశంపై కేంద్ర మంత్రి ఖట్టర్‌తో కిషన్‌రెడ్డి చర్చ..!



క్రాంతి న్యూస్ :కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు.

ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.



# ఈ సమస్యలుంటే నిమ్మకాయ నీళ్లు ఎట్టి పరిస్థితుల్లో తాగకూడదు



హెల్త్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):కరోనా తర్వాత చాలా మంది తమ జీవనశైలిలో మార్పులు చేసుకుంటున్నారు. ఆరోగ్యంగా ఉండటం కోసం చాలా మంది నిమ్మరసం అంటే నిమ్మకాయ నీటిని ఉదయాన్నే తాగడం అలవాటు చేసుకున్నారు. నిమ్మరసం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్-సి ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బరువు తగ్గడానికి కూడా సాయపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో చాలా మంది నిమ్మకాయ నీళ్లు తాగడం అలవాటు చేసుకున్నారు. అయితే, దీన్ని తాగడం వల్ల కొందరి ఆరోగ్యానికి హాని కలుగుతుంది. పలు అధ్యయనాలు, నిపుణుల ప్రకారం నిమ్మకాయ నీళ్లు ఎవరు తాగకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

### అసిడిటీ సమస్యలు

యాసిడ్ రిఫ్లక్స్ (గుండెల్లో మంట), గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి, పెప్టిక్ అల్సర్ ఉన్నవారు నిమ్మరసం తాగకూడదు. నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ ఉత్పత్తిని పెంచి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్, కడుపు నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది. ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగడం వల్ల ఎసిడిటీ సమస్య మరింత పెరుగుతుంది. అందుకే ఇలాంటి నిమ్మరసం తాగడానికి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

### దంత సమస్యలున్నవారు

ఎనామెల్ బలహీనపడినవారు లేదా దంత సున్నితత్వం ఉన్నవారు నిమ్మరసానికి దూరంగా ఉండాలని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. నిమ్మకాయలోని సిట్రిక్ యాసిడ్ దంతాలపై ఉండే ఎనామెల్‌ను బలహీనపరుస్తుంది. దీనివల్ల దంతాలు సున్నితంగా మారడం, పసుపు రంగులోకి మారడం లేదా దంత క్షయం వంటి సమస్యలు రావచ్చు. నిమ్మరసం తాగిన తర్వాత నోటిని శుభ్రం చేసుకోవడం మంచిది.

### కిడ్నీ సమస్యలు ఉన్నవారు

ఈ రోజుల్లో చాలా మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు నిమ్మకాయ నీళ్లు తాగకూడదని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని అధ్యయనాల ప్రకారం, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగకూడదు. ఇలాంటి వారు నిమ్మరసం తాగితే కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. ఎందుకంటే నిమ్మకాయ నీటిలో ఆక్సలేట్ అధికంగా ఉంటుంది.

### కీళ్ల నొప్పులు ఉన్నవారు

కీళ్ల నొప్పులు ఉన్నవారు కూడా నిమ్మకాయ నీటిని చాలా పరిమిత పరిమాణంలో తాగాలి. నిమ్మకాయలో ఉండే యాసిడ్ ఎముకలలో కాల్షియంను తగ్గించడం ప్రారంభిస్తుంది. దీని కారణంగా ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతాయి. దీంతో, మీ కీళ్ల నొప్పుల సమస్యలు మరింత పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### వీళ్లు కూడా దూరంగా ఉండాలి

తేనె కలిపిన నిమ్మరసం తాగేవారు జాగ్రత్తగా ఉండాలి. తేనెలో చక్కెర ఉంటుంది కాబట్టి, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది.

నిమ్మరసం గొంతునొప్పిని మరింత పెంచవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

బరువు తగ్గడం కోసం బారియాట్రిక్ సర్జరీ చేయించుకున్న వారు నిమ్మకాయ నీరు తాగకూడదు.

నిమ్మకాయ నీరు సరైన పరిణామంలో తాగాలి. ఎక్కువ మోతాదులో తాగితే వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యుణ్ని సంప్రదించి తగిన సలహా తీసుకోవడం ముఖ్యం.

# ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

హెల్త్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందిండమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.



### షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..

ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

### ఏ సమయంలో తాగాలి..?

బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళ్లను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

### ఇలా కూడా చేయవచ్చు..


ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.

# చియా సీడ్స్, నల్ల ఎండు ద్రాక్ష కలిపి నానపెట్టి తీసుకుంటే ఇన్ని లాభాలా..?

హెల్త్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాల నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల శరీరానికి లోపలి నుంచి పోషణ, శక్తి లభిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, చియా విత్తనాలలో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వీటి నీటిని తాగడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య తొలగిపోతుంది. చియా విత్తనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇవి నానబెట్టిన నీరు మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను తొలగిస్తుంది.

నల్ల ఎండుద్రాక్షలో విటమిన్ సి, చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటి నీరు రోగ నరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఎండుద్రాక్ష, చియా విత్తనాలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తాయి. వాటి నీరు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రెండింటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ప్రతిరోజూ వాటి నీటిని తాగడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి.

నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ సహజ చక్కెర, ప్రోటీన్ కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి.



ఉదయాన్నే వీటి నీటిని తాగడం వల్ల రోజంతా చురుగ్గా ఉండవచ్చు. చియా విత్తనాలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. ఎండుద్రాక్ష స్వీట్ తినాలన్న కోరికను తగ్గిస్తుంది. వాటి నీరు కొవ్వును వేగంగా కరిగిస్తుంది. బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. నల్ల ఎండుద్రాక్ష, చియా విత్తనాలు రెండూ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది.

# గేల్, కోహ్లి సెంచరీల క్లబ్‌లో చేరిన మ్యాక్స్‌వెల్

స్పోర్ట్స్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):మేజర్ లీగ్ క్రికెట్ 2025 ఎడిషన్‌లో భాగంగా లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్‌తో ఇవాళ (జూన్ 18) జరిగిన మ్యాచ్‌లో వాషింగ్టన్ ఫ్రీడం కెప్టెన్, ఆసీస్ విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ సుడిగాలి శతకంతో విరుచుకుపడ్డాడు. ఈ మ్యాచ్‌లో మ్యాక్సీ కేవలం 49 బంతుల్లో 13 సిక్సర్లు, 2 ఫోర్ల సాయంతో అజేయమైన 106 పరుగులు చేశాడు. ఈ సెంచరీకి మ్యాక్స్‌వెల్‌కు టీ20ల్లో ఎనిదవది.

ఈ సెంచరీతో మ్యాక్స్‌వెల్ క్రిస్ గేల్, విరాట్ కోహ్లి టీ20 సెంచరీల క్లబ్‌లో చేరాడు. పొట్టి క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో 10వ స్థానానికి దూసుకొచ్చాడు. పొట్టి క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉంది. ఈ ఫార్మాట్‌లో గేల్ 22 శతకాలు బాదాడు.

గేల్ తర్వాత ఈ రికార్డు పాక్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజమ్ (11) పేరిట ఉంది. ఈ ఫార్మాట్‌లో టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి 9 సెంచరీలు బాదాడు. తాజా సెంచరీతో మ్యాక్స్‌వెల్ మైఖేల్ క్లింగర్, ఆరోన్ ఫించ్, డేవిడ్ వార్నర్, జోస్ బట్లర్, రోహిత్ శర్మ సరసన చేరాడు. వీరంతా పొట్టి క్రికెట్‌లో తలో ఎనిమిది సెంచరీలు బాదారు.

పొట్టి క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన టాప్-10 క్రికెటర్లు..

గేల్-22
బాబర్ ఆజమ్-11
విరాట్ కోహ్లి-9
రిలీ రొస్సో-9
మైఖేల్ క్లింగర్-8
ఆరోన్ ఫించ్-8
డేవిడ్ వార్నర్-8
జోస్ బట్లర్-8
రోహిత్ శర్మ-8
మ్యాక్స్‌వెల్-8



మ్యాచ్ విషయానికొస్తే.. మ్యాక్స్‌వెల్ విధ్వంసకర శతకంతో విరుచుకుపడటంతో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ఫ్రీడం నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు (68/4) బరిలోకి దిగిన మ్యాక్సీ తొలుత నిదానంగా ఆడాడు. తొలి 15 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. ఆతర్వాత మ్యాక్సీకి పూనకం వచ్చింది. 34 బంతుల్లో 13 సిక్సర్లు, 2 ఫోర్ల సాయంతో 95 పరుగులు చేశాడు.

ఒబస్ పియెనార్‌ను (15 బంతుల్లో 11 నాటౌట్) మరో ఎండ్‌లో పెట్టుకొని మ్యాక్సీ తన విధ్వంసకాండను కొనసాగించాడు. వాషింగ్టన్ ఇన్నింగ్స్‌లో మ్యాక్సీ మినహా మిచెల్ ఓవెన్ ఒక్కడే (11 బంతుల్లో 32) కాస్త పర్వాలేదనిపించాడు. రచిన్ రవీంద్ర 8, ఆండ్రియస్ గౌస్ 12, మార్క్ చాప్‌మన్ 17, జాక్ ఎడ్వర్డ్స్ 11 పరుగులు చేశాడు. నైట్‌రైడర్స్ బౌలర్లలో కోర్నె డ్రై, తన్వీర్ సంఘా తలో 2 వికెట్లు పడగొట్టగా.. జేసన్ హోల్డర్ ఓ వికెట్ తీశాడు.

అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన నైట్‌రైడర్స్ 16.3 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. జాక్ ఎడ్వర్డ్స్, మిచెల్ ఓవెన్ తలో 3, సౌరభ్ నేత్రవల్కర్ 2, మార్క్ అడైర్, ఇయాన్ హాలండ్ చెరో వికెట్ పడగొట్టి నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు.

నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్‌లో సైఫ్ బదార్ (32), జేసన్ హోల్డర్ (23), షాడ్లే (12), కోర్నె డ్రై (13) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ జట్టులో తొలి ముగ్గురు బ్యాటర్లు అలెక్స్ హేల్స్, సునీల్ నరైన్, ఉన్ముక్త్ చంద్ డకౌట్ కాగా.. రోవ్‌మన్ పావెల్ (4), మాథ్యూ ట్రంప్ (2), ఆండ్రీ రసెల్ (4) సింగిల్ డిజిట్ స్కోర్లకే టపా కట్టేశారు. సూపర్ సెంచరీ చేసిన మ్యాక్స్‌వెల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

# కోహ్లి లేకుండా టీమిండియాతో సిరీస్.. స్టోక్స్ రియాక్షన్ వైరల్!



స్పోర్ట్స్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):ఇంగ్లండ్‌తో ప్రతిష్టాత్మక టెస్టు సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. ఇరుజట్ల మధ్య జూన్ 20 నుంచి ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆరంభం కానుంది. కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత జట్టు స్టోక్స్ బృందంతో తలపడనుంది. దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి, మాజీ సారథి రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత టీమిండియా ఆడే తొలి టెస్టు సిరీస్ కావడంతో గిల్ సేన ఎలా ఆడబోతుందన్న అంశంపైనే క్రికెట్ ప్రేమికుల దృష్టి కేంద్రీకృతమైంది.

ఈ నేపథ్యంలో సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ విరాట్ కోహ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా కోహ్లి సేవలను కచ్చితంగా మిస్ అవుతుందని.. అతడి పోరాటపటిమ, పట్టుదలకు ఎవరూ సాటిరారని పేర్కొన్నాడు. క్లాస్ ప్లేయర్ లేకుండా బరిలోకి దిగడం భారత జట్టుకు కాస్త కష్టంగానే ఉంటుందని తెలిపాడు.

ఈ మేరకు.. "పోరాటతత్వం గల.. అదే విధంగా క్రీడాస్ఫూర్తిని రగిల్చే కోహ్లిని టీమిండియా మిస్ అవుతుందనడంలో సందేహం లేదు. గెలుపు కోసం అతడు పడే తాపత్రయం, అందుకోసం అతడు చేసే పోరాడే విధానానికి ఎవరూ సాటిరారు.

18వ నంబర్‌ను అతడు తన గుర్తింపుగా మార్చుకున్నాడు. వేరొక భారత ఆటగాడి జెర్సీపై నంబర్ 18ను చూడటం కాస్త చిత్రంగానే అనిపించవచ్చు. సుదీర్ఘకాలంగా అతడు టీమిండియా క్లాస్ ప్లేయర్‌గా కొనసాగిన తీరు అమోఘం" అని బెన్ స్టోక్స్ పేర్కొన్నాడు.

అదే విధంగా కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. తాను అతడి మెసేజ్ చేశానన్న స్టోక్స్... అతడు లేని టెస్టు క్రికెట్ ఆడటం అంత గొప్పగా ఉండదని చెప్పానన్నాడు. " విరాట్ కోహ్లికి ప్రత్యర్థిగా ఆడటంలో ఎంతో మజా ఉంటుంది. కానీ ఇకపై అది జరుగబోదని తెలిసి నాకు కాస్త విచారంగా అనిపించింది.

మైదానంలో ఉన్నప్పుడు యుద్ధరంగంలో ఉన్నట్లే నేను, కోహ్లి భావిస్తాం. ఆట విషయంలో మా ఇద్దరి ఆలోచనా విధానం ఒకే విధంగా ఉంటుంది. ఇంగ్లండ్ జట్టు మీద అతడు ఎంతో గొప్పగా ఆడాడు. అతడొక క్లాస్ ప్లేయర్" అని స్టోక్స్ కోహ్లిపై ప్రశంసలు కురిపించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఇంగ్లండ్ క్రికెట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది.


కాగా టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి తన పద్నాలుగేళ్ల టెస్టు కెరీర్‌లో.. 123 మ్యాచ్‌లు ఆడి 9230 పరుగులు సాధించాడు. ఇందులో ముప్పై శతకాలు ఉన్నాయి. అంతేకాదు.. టీమిండియా టెస్టు కెప్టెన్‌గా కోహ్లి ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందుకున్నాడు. గ్రేమ్ స్మిత్ (53 విజయాలు), రిక్కీ పాంటింగ్ (48 విజయాలు), స్టీవ్ వా(41 విజయాలు) తర్వాత అత్యధిక టెస్టు విజయాలు (40) అందుకున్న సారథిగా నిలిచాడు. ఇంగ్లండ్ గడ్డ మీద కెప్టెన్‌గా పది టెస్టులు ఆడిన కోహ్లి.. మూడింట జట్టును గెలిపించాడు.

# ప్రపంచకప్ తర్వాత వీడ్కోలు..



స్పోర్ట్స్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ): న్యూజిలాండ్ మహిళల క్రికెట్ జట్టు సారథి సోఫీ డెవిన్ వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. ఈ ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న వన్డే ప్రపంచకప్ తర్వాత ఆమె ఈ ఫార్మాట్ నుంచి తప్పుకోనుంది. ఈ మేరకు న్యూజిలాండ్ క్రికెట్ (ఎన్‌జెడ్‌సీ) ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.ఇప్పటిదాకా 152 వన్డేలు ఆడిన 35 ఏండ్ల ఈ వెటరన్ ఆల్‌రౌండర్.. 3,990 పరుగులు చేసింది. ఇందులో 8 శతకాలు, 16 అర్ధ శతకాలున్నాయి. బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించిన డెవిన్.. 107 వికెట్లు తన ఖాతాలో వేసుకుంది. కివీస్ తరఫున అత్యధిక పరుగులు (వన్డేల్లో) చేసిన బ్యాటర్లలో నాలుగో స్థానంలో ఉన్న డెవిన్.. వికెట్ల విషయంలో రెండో స్థానంలో నిలిచింది.

# లండన్‌లోని కోహ్లి నివాసానికి వెళ్లిన శుభ్‌మన్ గిల్, పంత్



స్పోర్ట్స్ న్యూస్ ,18 జూన్ ( క్రాంతి న్యూస్ ):డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో తొలి సిరీస్‌కోసం భారత జట్టు పక్కాగా సిద్ధమవుతోంది. ఇంగ్లండ్‌తో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది శుభ్‌మన్ గిల్ సేన. ఇప్పటికే ఆటగాళ్లంతా ఇంగ్లండ్ చేరుకున్నారు. సిరీస్ ఆరంభానికి సమయం దగ్గరపడుతుండటంతో జట్టు ఆటగాళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో లండన్‌లోని భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి నివాసానికి పలువురు స్టార్ క్రికెటర్లు వెళ్లినట్లు తెలిసింది. టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్, వైస్ కెప్టెన్ రిషభ్ పంత్, పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు కోహ్లి ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. వీరికి కోహ్లి ఫ్యామిలీ ప్రత్యేక ఆతిథ్యం ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

భారత్, ఇంగ్లండ్‌ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌కు మరో రెండు రోజులే ఉంది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో ఇరుజట్ల మధ్య తొలి టెస్టు జరుగనుంది. డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో ఇరుజట్లకు ఇది మొదటి సిరీస్. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలో చివరిసారిగా 2007లో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ విజేతగా నిలిచిన టీమిండియా.. ఈసారి ట్రోఫీ కొల్లగొట్టాలనే కసితో ఉంది. దాంతో, ఇరుజట్ల మధ్య హోరాహోరీ పోరు ఖాయం అనిపిస్తోంది. ఇక ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లండ్ నుంచి హుటాహుటిన స్వదేశం వచ్చిన గంభీర్ త్వరలోనే జట్టుతో కలవనున్నారు.

సినిమా న్యూస్
epaper.krtvnews.com

# పూరి చిత్రంలో సంయుక్త



సంయుక్తా తెలుగు, హిందీ, తమిళం అని తేడాల్లేకుండా అన్ని భాషల్ని చుట్టేస్తోంది. వరుస సినిమాలతో జోరు చూపిస్తోంది. అయితే ఇప్పుడామె ఖాతాలో మరో పాన్ ఇండియా సినిమా చేరింది. తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి .. దర్శకుడు పూరి జగన్నాథ్ కలయికలో ఓ బహుభాషా చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. దీన్ని పూరి కనెక్ట్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. సీనియర్ నటి టబు ఓ ప్రధాన పాత్రధారిగా కనిపించనుంది. ఇప్పుడీ బృందంలోకి సంయుక్తా కూడా చేరింది. ఆమె ఈ సినిమాలో కీలక పాత్ర పోషించనున్నట్లు తెలియజేస్తూ చిత్ర వర్గాలు మంగళవారం సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ప్రకటనని విడుదల చేశాయి.

"ఆమె నడకలో హుందాతనం.. కళ్లలో ఆగ్రహం" అంటూ తన ఫొటోను పంచుకున్నాయి. ఇదొక పూర్తి స్థాయి మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానుంది. విజయ్ ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్న పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. త్వరలో చిత్రీకరణ మొదలు కానున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకి 'భిక్షాందేహి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక సంయుక్త ప్రస్తుతం తెలుగులో 'అఖండ 2: తాండవం' ,'స్వయంభూ' చిత్రాల్లో నటిస్తోంది. తమిళంలో లారెన్స్‌తో 'బెంజ్'లో సందడి చేయనుంది. హిందీ, మలయాళంలో ఒక్కో సినిమా చేస్తోంది.

# హీరో ఆర్య నివాసంలో ఐటీ సోదాలు



కోలీవుడ్ నటుడు ఆర్య నివాసంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు బుధవారం సోదాలు నిర్వహిస్తున్నారు. అన్నానగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఆయన చెందిన సీ షెల్ రెస్టరంట్లపై కూడా అధికారులు దాడులు చేస్తున్నారు. పన్ను ఎగవేత ఆరోపణల నేపథ్యంలోనే అధికారులు ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, ఈ దాడులను ఉద్దేశించి ఆర్య స్పందించారు. సీ షెల్ రెస్టరంట్లతో తనకు సంబంధం లేదని ఆయన స్థానిక మీడియాతో చెప్పారు. ఈ హెూటళ్ల నిర్వహణ బాధ్యతను ఆయన కొన్నేళ్లక్రితమే మరో వ్యక్తికి అప్పగించినట్లు తెలుస్తోంది.

# డ్రిల్ మాస్టర్ శివశంకర్‌గా చిరంజీవి..

అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను **2026** సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు –అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

# ఆమెకోసం షూటింగ్ లోకేషన్ ముంబైకి షిఫ్ట్

'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్'. యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే యష్ బర్త్‌డే పీక్ అంటూ గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నయనతారతో పాటు బాలీవుడ్ నటి కియార అద్వానీ నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే కియార గర్భవతి కావడంతో.. తాను చేస్తున్న అన్ని సినిమాల షూటింగ్‌లను వరుసుగా కంప్లీట్‌గా చేసుకుంది ఈ భామ.. భవిష్యత్తులో కూడా ఏ ప్రాజెక్ట్‌ను ఒకే చేయలేదు. అయితే కియార గర్భవతి కావడంతో..'టాక్సిక్' సినిమాలో తన పార్ట్ షూటింగ్ త్వరగా పూర్తవ్వడం కోసం యష్ తన లోకేషన్‌ని బెంగళూరు నుంచి ముంబైకి షిఫ్ట్ చేసుకున్నడంటా.. దీంతో మేకర్స్ కియారా – యష్‌ల మధ్య వచ్చే సన్నివేశాలను త్వరగా షూట్ చేసి కంప్లీట్ చేసినట్లు శాండల్‌వుడ్ మీడియా చెప్పుకోచ్చింది. అయితే ఒక నటి కోసం తన షూటింగ్ లోకేషన్‌నే మార్చిన యష్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.





# రామోజీ ఫిలిం సిటీ భయానక ప్రదేశం.. జీవితంలో అక్కడికి వెళ్లనన్న కాజోల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ అగర్వాల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు సౌత్ లో ఒకటి రెండు సినిమాల్లో మాత్రమే నటించింది. కాకపోతే కాజోల్ నటించిన హిందీ చిత్రాలు తెలుగులో డబ్ అయి దక్షిణాది ప్రేక్షకుల్లోనూ ఆమెకి మంచి గుర్తింపు వచ్చేలా చేశాయి.

దక్షిణాది ప్రేక్షకులను 'మెరుపు కలల' అనే చిత్రంతో పలకరించింది. ఇందులో అరవింద్ స్వామి, ప్రభు దేవాలతో కలిసి నటించింది. ఈ చిత్రం తర్వాత చాలా గ్యాప్ తీసుకొని ధనుష్ 'రఘువరన్ బీటెక్ 2' చిత్రంలో కీలక పాత్ర పోషించి ఆకట్టుకుంది. సెకండ్ ఇన్నింగ్స్‌లోను కాజోల్ అదరగొడుతుంది. త్వరలో మా అనే సినిమాతో పలకరించనుంది .జూన్ 24 ఈ చిత్రం థియేటర్స్‌లోకి రానుండగా, ఈ సందర్భంగా పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తుంది. తాజాగా హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిలిం సిటీ గురించి ఆసక్తికర కామెంట్ చేసింది కాజోల్. అదొక భయంకర ప్రదేశమని జీవితంలో మళ్ళీ అక్కడికి వెళ్లాలని అనుకోవట్లేదు అని చెప్పుకొచ్చింది.

తాను నటించిన ఓ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరగ్గా.. ఆ సమయంలో తాను నెగిటివ్ వైబ్స్ ఎదుర్కొన్నానని కాజోల్ చెప్పుకొచ్చారు. కొన్ని ప్రదేశాలు భయపెట్టాయి. వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవాలని అనుకున్నారు. జీవితంలోమరోసారి రామోజీ ఫిల్మ్ సిటీ వెళ్లాలనుకోలేదని ఆమె అన్నారు. అంతే కాదు.. రామోజీ ఫిల్మ్ సిటీని ప్రపంచంలోనే అత్యంత భయానక ప్రదేశాలలో ఒకటిగా వర్ణిస్తూ కామెంట్ చేసింది కాజోల్. మరి కాజోల్ ని అంతలా భయపెట్టిన సంఘటన ఏంటది మాత్రం రివీల్ చేయలేదు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com